విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 309 | గురువారం 12-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## ప్రముఖ గాయని మంగ్లీపై కేసు!



**చేవెళ్ల, జూన్ 11:** ప్రముఖ గాయని మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా చేవెళ్లలోని ఓ రిసార్ట్‌లో మంగ్లీ బర్త్‌డే వేడుకలపై ఎస్‌వోటీ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులూ లేకుండా పుట్టిన రోజు పార్టీ నిర్వహించడం, మద్యం సరఫరా చేయడం, గంజాయి సేవించిన వ్యక్తి పట్టుబడడంతో మంగ్లీ సహా నలుగురిపై కేసు పెట్టారు. సీఐ భూపాల్ శ్రీధర్ కేసు వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లిలోని త్రిపుర రిసార్ట్‌లో సింగర్ మంగ్లీ అలియాస్ సత్యవతి మంగళవారం రాత్రి తన బర్త్‌డే వేడుకలు జరుపుకొన్నారు. ఈ పార్టీకి కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, సినిమా పరిశ్రమకు చెందిన 22 మంది హాజరయ్యారు. అయితే అర్ధరాత్రి వేళ పెద్ద పెద్ద శబ్దాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఎస్‌వోటీ పోలీసులు సుమారు 12:45 గంటలకు చేవెళ్ల పోలీసులతో కలిసి త్రిపుర రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు.

# కేసీఆర్‌ది తెలంగాణ ద్రోహుల కుటుంబం

## నేనున్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీని కాంగ్రెస్‌లోకి రానివ్వ

- దుష్మన్ పరివారానికి కాంగ్రెస్‌లో జాగా లేదు - వారిది సెల్ఫ్ క్రియేషన్.. కవితది ఫ్యామిలీ డ్రామా
- ఇప్పుడు ఆమె కూడా దయ్యంగా మారిపోయారా? - మోదీ చదివిన బడిలోనే నేనూ చదివా
- మంత్రులకు పనిభారం ఎక్కువైతే తగ్గిస్తా - రాహుల్‌ది, నాది 'రేర్' కాంబినేషన్ - 2 రోజుల్లో 'కాళేశ్వరం'పై ప్రజలకు వివరిస్తా
- తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు - మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 11:** "నేను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌ది తెలంగాణ ద్రోహుల కుటుంబమన్నారు. కేసీఆర్ కుటుంబానిది సెల్ఫ్ క్రియేషన్ అని, కవితది ఫ్యామిలీ డ్రామా అని ఆరోపించారు. ప్రజల్లో బీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబంపై చర్చ లేకపోతే అందరి దృష్టిని తమవైపు తిప్పుకొనేందుకు ఆ కుటుంబం సెల్ఫ్ క్రియేషన్ చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే కవిత ఫ్యామిలీ డ్రామాకు తెరలేపారని చెప్పారు. "అసెంబ్లీ రౌడీ సినిమాలో బాషా క్యారెక్టర్‌ను చూస్తే కేసీఆర్ కుటుంబంలోని పాత్రలు అర్థమవుతాయి. బాషాలా కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ సమయానికి తగిన పాత్రలు పోషిస్తున్నారు. అమాయకుడిని టార్గెట్ చేసి తమలో తాము కొట్టుకుంటున్నట్లు నటిస్తుంటారు. అలాగే ప్రజల్ని అమాయకులుగా భావించి ఈ కుటుంబం తమలో తాము గొడవ పెట్టుకున్నట్లు నటిస్తోంది. అందరూ కలిసి కాళేశ్వరం కమిషన్ దగ్గరకు పోయి ఆందోళన చేయడం చూస్తుంటేనే అదో డ్రామా అని అర్థమైపోతుంది. ఇంత కాలం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత.. ఈ రోజు వాళ్లతో కలిసి కనిపించింది. అంటే కవిత కూడా దెయ్యంగా మారిపోయారా? ఆమే సమాధానం చెప్పాలి. నాకు ముందే తెలుసు కాబట్టి.. కేసీఆర్ కుటుంబమే కొరివి దెయ్యాలని చెప్పాను. అందుకే నేను ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కుటుంబానికి చోటు లేదు. తెలంగాణకు కేసీఆర్, ఆయన కుటుంబం దుష్మన్. అలాంటి దుష్మన్ పరివారానికి కాంగ్రెస్ పార్టీలో జాగా లేదు" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్ని వందల సార్లయినా ఢిల్లీకి వస్తానన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉన్నప్పుడు ఇక్కడికి రాకపోతే ఇంకెక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌంసకు ఎందుకు వెళుతున్నారని నిలదీశారు. ఏబీవీపీ నుంచి తాను డ్రాపౌట్ విద్యార్థిని కాదని, ఎలివేట్ విద్యార్థినని చెప్పారు. 'మోదీ బడిలో నేను చదవలేదు. మోదీ చదివిన బడిలోనే నేనూ చదివాను' అని రేవంత్ తెలిపారు. మంత్రివర్గంలో ఎవరికైనా పనిభారం ఎక్కువనిపిస్తే తగ్గిస్తానన్నారు. హైదరాబాద్ వెళ్లిన తర్వాత సమీక్ష నిర్వహిస్తానని, అవసరమైతే మార్పులు చేస్తామని చెప్పారు. కొత్త మంత్రులకు తన దగ్గర ఉన్న శాఖలే కేటాయిస్తానన్నారు. కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేస్తామని, కేంద్రం చట్టం చేయకుంటే కాంగ్రెస్ పార్టీ సీట్ల కేటాయింపులోనైనా రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ కార్యదర్శుల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తున్నామని, 29 ప్రభుత్వ శాఖల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారులను నియమించామని తెలిపారు. బీఆర్ఎసపై ఏనాడూ కక్ష పూరిత రాజకీయాలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీతో తనది రేర్ కాంబినేషన్ అన్నారు. రేర్ అంటే 'రాహుల్-రేవంత్' అని అభివర్ణించారు. కుల గణన అమలు గురించి వివరించేందుకే ఢిల్లీ వచ్చానన్నారు. కుల గణనలో తెలంగాణ మోడల్ దేశానికే రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తెలంగాణ కుల గణన తీరు తెన్నులను వివరించానని తెలిపారు.



**కుల గణన సర్వే 97 శాతం పూర్తి..**

కుల గణన సర్వేను 97 శాతం పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ స్వలాభం కోసమే అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కుల గణన సర్వేలో తన ఇంటికి ఎవరూ రాలేదన్న కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధుల ఇళ్లలో కుల గణన సర్వే ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు తానే స్వయంగా సూచించానని తెలిపారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే 60 రోజులు నిర్వహించామని, అప్పటికీ ఎవరైనా మిగిలితే ప్రత్యేకంగా నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నంబర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఇంటింటి సర్వేలోనే 96 శాతం పూర్తయిందని, ప్రత్యేక కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా ఒకశాతం నమోదు చేసుకున్నారని, మొత్తం 97 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. నిజంగా కిషన్‌రెడ్డికి తన వివరాలు నమోదు చేసుకోవాలని ఉంటే, టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసినా సరిపోయేదని చెప్పారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణలు అమలు చేశామన్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో 8 మంది రెడ్లు, నలుగురు వెలమ, ఒక కమ్మ, ఒక ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చోట్లు కల్పించారని.. దాదాపు 40 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఒక్కో పదవి ఇచ్చారని విమర్శించారు. తాము మాత్రం ఎస్సీల్లో నలుగురికి మంత్రి పదవులు, స్పీకర్ పదవి ఇచ్చామని చెప్పారు.

## వివేక్‌కు గనులు, ఉపాధి కల్పన

- అడ్లూరికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం
- వాకిటికి పశుసంవర్ధకం, యువజన, క్రీడలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు లేవు



**హైదరాబాద్, జూన్ 11:** ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలు ఖరారయ్యాయి. గడ్డం వివేక్ వెంకటస్వామికి గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి పశు సంవర్ధకంతో పాటు.. యువజన, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమంతో పాటు.. ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖలను కేటాయించారు. ఈ మేరకు బుధవారం రాత్రి ప్రభుత్వం జీవో-131ని విడుదల చేసింది. కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ.. వెంటనే శాఖలు కేటాయింపు జరగకపోవడంపై ఎవరికి ఏ శాఖలు కేటాయిస్తారనే అంశంపై సర్వత్రా నెలకొన్న ఉత్కంఠకు ప్రభుత్వం తెరదించింది. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు నేపథ్యంలో ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులుంటాయనే ప్రచారం జోరుగా సాగుతోందని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారనే ప్రచారం జరిగింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ తన వద్ద ఉన్న శాఖల్లోంచే కొత్తవారికి సర్దుబాటు చేశారు. పాత మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. కాగా.. మునిసిపల్, హెూం, విద్య, మరికొన్ని శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. తదుపరి జరిగే మంత్రివర్గ విస్తరణ తర్వాత.. సీఎం ఈ శాఖలను కొత్త మంత్రులకు కేటాయించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత మంత్రుల వద్ద ఒకటికంటే ఎక్కువ శాఖలున్నాయి. కొత్త మంత్రులకు కూడా అదే తరహాలో కేటాయింపులు చేయడం గమనార్హం..! కొత్తగా రాష్ట్రమంత్రి వర్గంలోకి వచ్చిన గడ్డం వివేక్ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన తండ్రి గడ్డం వెంకటస్వామి(కాకా) కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వివేక్ అన్న.. ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర కార్మిక మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు వివేక్ కూడా అదే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తుండడం గమనార్హం..! రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ఏర్పడిన తరువాత సీఎం మినహా 11 మందితో మంత్రివర్గం కొలువుదీరింది. ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణపై తీవ్ర చర్చ జరిగినా.. అదిగో-ఇదిగో అంటూ రాజకీయవర్గాల్లో ప్రచారం జరిగింది. చివరికి ముగ్గురు కొత్త మంత్రులను నియమించారు. దీని వెనక భారీ కసరత్తే జరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సామాజిక సమీకరణాలు, రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకుని, కొత్త మంత్రుల పేర్లను ఖరారు చేసినట్లు పేర్కొంటున్నాయి. అయితే.. కొత్త మంత్రుల రాకతో.. పాతవారి శాఖల్లో మార్పులుంటాయని ప్రచారం జరిగింది. అలాంటిదేమీ లేకపోవడంతో సీనియర్లుఊపిరి పీల్చుకున్నారనే చర్చ జరుగుతోంది.

## ప్రపంచ నైపుణ్య రాజధానిగా తెలంగాణ

**2030కల్లా శిక్షణ పూర్తికి.. స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ అంగీకారం: శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణను 'ప్రపంచ నైపుణ్య రాజధాని'గా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ 'ఆర్మ్ హెూల్డింగ్స్' ప్రతినిధులతో బుధవారం ఆయన సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గురించి సంస్థ ప్రతినిధులకు వివరించారు. సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో దిగ్గజ సంస్థగా ఉన్న ఆర్మ్ హెూల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చినందుకు ఆ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణకు యువతే పెద్ద ఆస్తి అని.. వారిలో ప్రతిభకు కొదువలేదని, కొంచెం సానబెడితే మెరికల్లా తయారవుతారని వివరించారు. మలేసియాకు చెందిన 'స్ప్రింగ్ సెమీ కండక్టర్స్' సీఈవోతోనూ మంత్రి సమావేశమయ్యారు. "

## కేసీఆర్ ఫాంహౌస్‌లో జారిపడ్డ పల్లా

- విరిగిన ఎడమ తుంటి..
- యశోద ఆస్పత్రిలో శస్త్రచికిత్స
- పరామర్శించిన కేసీఆర్




**హైదరాబాద్ సిటీ/జనగామ, జూన్ 11:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గాయపడ్డారు. బుధవారం ఉదయం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసలో బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డారు. దీంతో ఆయన తుంటికి బలమైన గాయమైంది. వెంటనే చికిత్స కోసం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించి సాయంత్రం ఆపరేషన్ చేశారు. పల్లాకు ఆరు వారాలపాటు విశ్రాంతి అవసరమని సూచించారు. కాగా, బుధవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేసీఆర్.. అనంతరం యశోద ఆస్పత్రికి వెళ్లి రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కేసీఆర్ వెంట హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, సంతోషకుమార్ ఉన్నారు.

# నీటి నిల్వ నిర్ణయం అధికారులదే

- పంప్‌హౌస్ హెడ్‌కు తాకేంతవరకు నీటిని వారే నిల్వ చేశారు.. నేను ఆదేశాలివ్వలేదు
- ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు రూ.280 కోట్ల నిధులు విడుదల చేశాం
- ప్రాజెక్టు వినియోగం ద్వారా సమకూరే నిధులతో రుణాలు చెల్లించాలనుకున్నాం
- వివిధ కారణాల వల్ల సాధ్యం కాలేదు.. పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్
- మాజీ సీఎంపై కమిషన్ ప్రశ్నల వర్షం.. బహిరంగ విచారణపై కేసీఆర్ అభ్యంతరం

**హైదరాబాద్, జూన్ 11:** కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలన్న నిర్ణయం అధికారులదేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు తెలిపారు. పంప్‌హౌస్ హెడ్‌కు తాకేంతవరకు నీటిని వారే నిల్వ చేశారని చెప్పారు. నీటి నిల్వకు తాను ఎటువంటి ఆదేశాలూ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం తమ ప్రభుత్వ హయాంలో రూ.280 కోట్ల నిధులు విడుదల చేశామని, వాటిని వినియోగించే అధికారం కూడా అధికారులకు దఖలు పరిచామని వెల్లడించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన నిర్ణయం నాటి మంత్రివర్గం తీసుకుందని, ప్రభుత్వ ఆమోదంతోనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామన్నారు. బ్యారేజీల కోసం స్థలాల ఎంపిక పూర్తిగా సాంకేతికంగానే జరిగిందని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం కోసం నిధులు సమీకరించేందుకే ఇరిగేషన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, ప్రాజెక్టు వినియోగం ద్వారా సమకూరే నిధులతో ఆ రుణాలను తిరిగి చెల్లించాలనుకున్నామని వివరించారు. కానీ, వివిధ కారణాల వల్ల అది సాధ్యం కాలేదన్నారు. కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ బుధవారం హాజరయ్యారు. అయితే విచారణకు ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓపెన్ కోర్టులో కేసీఆర్‌ను విచారించేందుకు కమిషన్ ఏర్పాట్లు చేయగా.. తనకు తీవ్రంగా జలుబు ఉందని, గుంపులో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఓపెన్ కోర్టు విచారణ వద్దని చెప్పడంతో కమిషన్ అందుకు అంగీకరించింది. అప్పటిదాకా ఓపెన్ కోర్టులో కూర్చున్నవారందరితోపాటు కేసీఆర్‌కు తోడుగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బయటికి పంపించింది. అనంతరం ముఖాముఖి విధానంలో కేసీఆర్‌ను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన విచారణ 50 నిమిషాల పాటు కొనసాగింది. విచారణ సందర్భంగా 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార' పేరుతో ఇటీవల హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆంగ్ల ప్రతిని కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు. కేసీఆర్: కాళేశ్వరం బ్యారేజీలు కట్టాలనే నిర్ణయం



రాజకీయమైనదే అయినప్పటికీ.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) తెలిపింది. అక్కడ 165 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని లేఖ రాసింది. అందులోనూ 63 టీఎంసీలు ఎగువ రాష్ట్రాలకు వాటా ఉందని, ఆ రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టుకుంటే 63 టీఎంసీల నీరు దిగువకు రావని చెప్పింది. మరోవైపు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరుపగా... బ్యారేజీని 148 అడుగులతో కట్టడానికే అనుమతిస్తామని చెప్పారు. 152 అడుగులతో బ్యారేజీ కడితే ముంపు ఉంటుందని, ఇందుకు అంగీకరింబోమని అన్నారు. దీంతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు నిర్ణయం తీసుకున్నాం. దీనికన్నా ముందు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం సాధ్యం కాదని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టాలని హైపవర్ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై వ్యాప్కోసతోలైడార్ సర్వే చేయించగా.. మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉందని అందులో 230 టీఎంసీల నీటి వినియోగానికి మేడిగడ్డ వద్ద అవకాశం ఉందని నివేదిక ఇచ్చింది.

## కేసీఆర్ వెంట్రుక కూడా రేవంత్ పీకలేరు

**కాంగ్రెస్‌ను బజార్‌లో నిలబెడతాం: కేటీఆర్**



**హైదరాబాద్, జూన్ 11 :** గతంలో చిల్లర పనులు చేసి, బ్యాగులు మోసి జైల్లో పడిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులను కూడా జైల్లో పెట్టాలనే వికృత ఆలోచనతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. "రేవంత్.. ఓ చిల్లర ముఖ్యమంత్రి. ప్రభుత్వం నడపడం చేతగాని అసమర్థ నాయకుడు. మంత్రులకు శాఖలు కేటాయించే అధికారం కూడా లేనోడు. చివరకు ఢిల్లీకి వెళ్లి మంత్రిత్వ శాఖలు నిర్ణయించుకునే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్‌కు క్యాబినెట్ అంటే అర్థం కాదు. అది ఎలా పని చేస్తుందో కూడా తెలియదు. రాష్ట్ర ప్రయోజనాల కన్నా.. రాజకీయ స్వార్థమే ముఖ్యమనుకొని రాక్షసానందం పొందడం రేవంత్‌రెడ్డి నైజం" అని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి గురువునే కరకట్టకు తరిమేసిన కేసీఆర్‌ను ఆయనేమీ చేయలేరని, కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరని వ్యాఖ్యానించారు. బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా-ఈ రేసింగ్ విచారణల పేరిట రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## కేటీఆర్.. వీపు సాపు చేస్తరు జాగ్రత్త!

- ఇప్పటికైనా భాష మార్చుకో: మేడిపల్లి
- సీఎంపై చిల్లర వ్యాఖ్యలు సహించబోం: కాల్వ సుజాత
- బీసీలను మోసం చేస్తున్న ఆర్.కృష్ణయ్య: ఈరవత్రి

**హైదరాబాద్/న్యూఢిల్లీ, జూన్ 11:** కేటీఆర్ భాషను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యాఖ్యానించారు. అమెరికాలో చదివి, ఉద్యోగం చేసి వచ్చిన కేటీఆర్ భాష విని వీధి రౌడీలు సైతం సిగ్గుపడతారన్నారు. ఇప్పటికైనా భాష మార్చుకోని పక్షంలో తెలంగాణ ప్రజలు వీపు సాపు చేస్తరు.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేటీఆర్ అచ్చోసిన ఆంబోతులా రంకెలువేస్తూ సీఎం రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో దూలనాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పు చేసినందునే కాళేశ్వరం కమిషన్ ఆయనను విచారణకు పిలిచిందన్నారు. తమ అవినీతి బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్‌పై చిల్లర మల్లర మాటలు మాట్లాడితే ఇక సహించబోమంటూ కేటీఆర్‌నుద్దేశించి టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌సర్పన్ కాల్వ సుజాత హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్రంలో బీజేపీ కులగణన చేస్తోందని ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. 40 ఏళ్లుగా పోరాడిన ఆర్.కృష్ణయ్య.. బీజేపీలో ఉంటూ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. సహకార ఉద్యమంలో యువతకు భాగస్వామ్యం కల్పించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి 120 మంది డిగ్రీ విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని, పిచ్చికుక్కలా రోడ్డుపై మొరుగుతున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# కేసముద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**తొవ్వ, కేసముద్రం, జూన్ 11:** ఎన్ వి వేణుగోపాల చారి సీజ్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం సబ్ డివిజన్ లో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారుల సమస్య లు సాధన ఆహ్వానించి అన్ని రికార్డ్ చేసుకోవడం జరిగింది మరియు అందులో బిల్లింగ్ కు సంబంధించి, ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించి వచ్చిన 8 సమస్యలలో నాలుగు సమస్యలు అక్కడికక్కడ పరిష్కరించామని సీజీ చైర్ పర్సన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ సభ్యులు కె. రమేష్ గారు మేంబర్ టెక్నికల్, చరణ్ దాస్ మెంబెర్ ఫైనాన్స్, యం.రామారావు ఇండిపెండెంట్ మెంబర్ మరియు మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ పి విజయకుమార్, డివిజన్ ఇంజనీర్ టెక్నికల్ పెద్దిరాజాం, ఎస్ఏఓ శంకర్, ఏడీఈ ప్రశాంత్, ఏఈ రాజు, ఏఏఓ లావణ్య, సబ్ ఇంజనీర్ కరుణాకర్, విద్యుత్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు జయపాల్ రెడ్డి పెరటి వెంకట్రం నర్సయ్య, రేసు శ్రీనివాసు, లక్కాకుల నరసయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# బడి గంట మ్రోగింది

**పండుగ వాతావరణంలో పాఠశాలలు పునర్ ప్రారంభించారు...**

**మనఊరు - మనబడి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడానికి గట్టి ప్రయత్నం**

**ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దృష్టి ...**





**తొవ్వ, మహబూబాబాద్, జూన్ 11:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ఈ రోజు( బుధవారం) బడి గంట మ్రోగింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పోటీ పడి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని వివిధ రకాలు, వినూత్న రీతిలో ప్రచారం చేశారు. ప్రైవేటు పాఠశాలలు రంగులు, హంగులతో విద్యార్థులను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా చేశారు. ఆకర్షనీయంగా కరపత్రాలు, గోడ పత్రికలు, హోర్డింగులకు భారీగా ఖర్చు చేసి అట్టహాసంగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం "తొవ్వ" ప్రతినిధి ప్రభుత్వ ఉపాధ్యాయుల అభిప్రాయం సేకరణ చేసింది. ప్రభుత్వ పాఠశాలలు సాధారణంగా ఇంటింటికీ తిరిగి తమ పాఠశాలలో చేర్పించాలని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థి పై ఎంత ఖర్చు చేస్తుందనే విషయంపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో ట్రైనీ టీచర్స్, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, ఎంతో కాంపిటీషన్స్ ఎదుర్కొని ఉద్యోగం సంపాదించిన యువ టీచర్స్ ఉన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్ చదివిన, డిగ్రీ ఫేలైన ఉపాధ్యాయులు ఉంటారు. కార్పోరేట్ వ్యవస్థలు చూపే పైపై మెరుగులు చూసి తొందరపడి లక్షలు ఖర్చు చేసి పిల్లలను చేర్చకండని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. చదువు, చదువు అంటూ గంటలకు గంటలు విద్యార్థుల మానసిక ఎదుగుదల లేకుండా విద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థి తాను ఆశించిన ఫలితాలు సాధస్తానో లేదో అని తొందర పాటు నిర్ణయాలు తీసుకుంటున్నారు. పిల్లలను యంత్రాలుగా తయారు చేస్తున్నారనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని చెప్పారు. అదే ప్రభుత్వ పాఠశాలలో మానసిక ఎదుగుదల, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ, శారీరకంగా ఎదుగుదలపై దృష్టి సారించి విద్యా బోధన జరుగుతుంది. ఆలోచించండి. మార్గదర్శకాలు పాటిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి విద్య, ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా మెనూ ప్రకారం భోజనం, పుస్తకాలు, నోట్ బుక్స్, యూనీఫారమ్ తదితరాలు సమయం లో ప్రభుత్వం అందిస్తుంది. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారం చేయడానికి ముందుకు రావాలని కోరారు.





## ఆశ్రమ పాఠశాలలో మౌళిక వసతులపై తనిఖీ : మండల తాహాశీల్దార్ నాగరాజు


**బయ్యారం,తోవ్వ,జూన్ 11**
మండలంలోని ఇర్సులాపురం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను,మండల కేంద్రంలోని బాలుర ఎస్సీ వసతి గృహాన్ని మండల తహసీల్దార్ నాగరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జూన్ 12న ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు ఇబ్బందులు కలగకుండా చూడాలని పాఠశాల హెచ్ఎం లకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సలహాలు సూచనలు అందించారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో మౌళిక వసతుల విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.



# జిల్లా పోలీస్ కార్యాలయానికి భద్రత ఏది ...?

**ఎస్పీ కార్యాలయానికి కారు గుద్దిన దుండగుడు ....**

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 11:**
దేశవ్యాప్తంగా తీవ్రవాద ముప్పు ప్రాంతాలుగా వున్నా జిల్లాలో పోలీస్ భద్రత పెంపొందించుకోవాలని జిల్లా పోలీస్ అధికారుల భద్రతను చూసుకోవాలని కేంద్ర హెూం శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీచేశాయి , ఇది ఇలా ఉండగా మహబూబాబాద్ జిల్లా లో సాక్షాత్ జిల్లా పోలీస్ కార్యాలయానికి రక్షణ కరువయినట్టు కనిపిస్తుంది . బుధవారం రాత్రి సుమారు 10:30 సమయంలో ఓ దుండగుడు అతి వేగంగా కారు వేసుకోని వచ్చి జిల్లా పోలీస్ బాస్ అధికార నివాసా గెట్ లోకి చొచ్చుకుపోయెందుకు యత్నించినట్టు సమాచారం తొవ్వ పత్రిక కి ఇంటికి వెళుతున్న పండ్ల వ్యాపారులు సమాచారం అందించారు సదరు దుండగుడు బయ్యారం ప్రాంతం నుంచి అతి వేగంగా వాహనం నడుపుతూ ముకుంద టాకీస్ రోడ్ రామచంద్ర పురం లో సదరు కారు తో అతీవేగంగా వెళ్లి నట్టు సమాచారం అందించారు సదరు కారు డ్రైవర్ బాటసారులు వాహన చోదకులు మీదకు వాహనం ఎక్కించే ప్రయతించినట్టు తెలుస్తుంది . మద్యం గంజా మత్తులో చేశారా. లేక కావాలనే చేశాడా విచరణలో తెలుస్తుంది ఏది ఏమైనా జిల్లా పోలీస్ అధికార నివాసానికి కారు తీసుకొని చొచ్చుకుపోవడం ఏంటని , జిల్లా ప్రజలు ప్రశ్నింసిస్తున్నారు .




## నేడు జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి: తహసీల్దార్ రమేష్

**తోవ్వ, నర్సింహులపేట, జూన్. 11**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రవేశపెట్టినటువంటి "భూభారతి" చట్టములో భాగంగా నర్సింహులపేట మండలములోని అన్నీ గ్రామములలో దివి.03/06/2025 నుండి 12/06/2025 వరకు వివిధ రకాల భూమి సమస్యలకు సంబంధించి రెవెన్యు సదస్సులు జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే, ఈ రోజు చివరి రోజు అనగా! 12వ తేదీ గురువారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నర్సింహులపేట, పడమటిగూడెం, గ్యామతండా, లోక్యతండా గ్రామాలకు సంబంధించిన రైతులు తమ యొక్క భూ సమస్యల గురించి రాతపూర్వకంగా ఇచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రమేష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అర్హులైన దళిత బహుజనులకు సంక్షేమ పథకాలు అందేలా ఎంపీ, ఎమ్మెల్యేలు చర్యలు చేపట్టాలి

**మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ భాస్కర్**

**భూభారతి చట్టం ద్వారా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలి**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 11**
దళిత బహుజనుల ఓట్లతో సీట్లలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ఎంపీ ఎమ్మెల్యేలురాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో వారికి సరైన కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ భాస్కర్ ప్రజా ప్రతినిధులను కోరారు. బుధవారం మండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్, మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ ల తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలు అణిచివేతకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం పేరిట ప్రజా ప్రభుత్వం చేపట్టిన పాలకులు సంక్షేమ పథకాల్లో బడుగు బలహీన వర్గాలకు మొండి చేయి చూపుతున్నారన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని చెరువు శిఖం భూములతో పాటు అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని ఉన్నతాధికారులు చొరవ చూపి భూభారతి చట్టం ద్వారా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా దేవాలయ భూములు, వక్స్ భూములు దర్జాగా కబ్జా చేశారని ఆరోపించారు. పేదలకు సంక్షేమ పథకాలతో పాటు అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు లేనట్లయితే మాల మహానాడు ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అద్దంకి యువ సైన్యం మండల అధ్యక్షులు బాణాల సంజీవ, నాయకులు గార అనిల్, సంజన్ సూర్య ప్రసాద్, బొడ్డు రమేష్, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల్లోనే అన్ని వసతులతో విద్యాబోధన సూపర్వైజర్ మల్లీశ్వరి

**అమ్మ మాట అంగన్వాడి బాట**

**కార్యక్రమం ఆయా సెక్టార్లలో నిర్వహించినసూపర్వైజర్లు నాగమణి, విజయ**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 11**
అంగన్వాడి కేంద్రాల్లోనే అన్ని వసతులతో విద్యా బోధన నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి అన్నారు బుధవారం మండలంలోని ఆయా సెక్టార్లలో సూపర్వైజర్లు, మల్లీశ్వరి విజయ, నాగమణి ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి గడపకు తిరుగుతూ అంగన్వాడీ కేంద్రాల్లోని వసతులను పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించడంతోపాటు బాల్యంలో వారి మెదడుకు మేత పెట్టే విధంగా ఆటపాటలతో విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు పంపితే ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని వసతులు అందిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గ్రామంలోని పుర ప్రముఖులు తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికె భూభారతి చట్టం రూపకల్పన

**తహసిల్దార్ చందా నరేష్**



**తోవ్వ, నెల్లికుదురు, జూన్ 11**
రాష్ట్రంలోనీ భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసిందని స్థానికతహసిల్దార్ చందా నరేష్ తెలిపారు. బుధవారం మండలంలోని రావిరాలలో భూభారతి చట్టంపై అవగాహన, ఆర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే గ్రామంలో అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు . గతంలో ధరణి పోర్టల్ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు నేరుగా తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఏళ్లుగా పరిష్కారం కాకుండా ఉన్నాయని వారు తమ సమస్యను వివరిస్తూ అర్జీ అందించినట్లయితే వాటిని ఆన్లైన్లో నమోదు చేసి దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే మండలంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఉద్యోగులు రాజు, తదితరులున్నారు

## 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం సుపరిపాలన,సామాజిక

# ఉన్నతే లక్ష్యంగా పరిపాలిస్తుంది

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య - మొక్కలు నాటిన బీజేపీ నాయకులు**

**బయ్యారం,తోవ్వ,జూన్ 11**

కాలుష్యరహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.బయ్యారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 11 ఏళ్ల బిజెపి మోడీ పాలనలో దేశం ప్రపంచ స్థాయిలో ఆర్థికంగా నాలుగో స్థానం సాధించిందని, అనంతరం మండల కమిటీ సమావేశం నిర్వహించి మండలంలో బిజెపిని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా మొక్కలు నాటారు. మోడీ 11 ఏళ్ల పాలనలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించిందని మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు.ఎన్?డీఏ ప్రభుత్వం సుపరిపాలన, పరివర్తనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించామని అన్నారు.ఎన్?డీఏ 11 ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకూ ప్రజల కేంద్రంగానే పాలన సాగించినట్లు వివరించారు.మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాల ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక 'స్వర్ణయుగం' అని యాప సీతయ్య పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్? అభివృద్ధి, వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు.దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్?-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. "నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు- సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించింది అని నాయిని శ్రీనివాస్ అన్నారు. మోదీ జాతీయ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో నక్సలిజం చివరి దశలో ఉంది.నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించపడుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు నాయిని



శ్రీనివాస్ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ సవరణ బిల్లు, మహిళా బిల్లు, పెద్ద నోట్ల రద్దు ఎన్?డీఏ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలని తెలిపారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లైనా సందర్భంగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే మంత్రంతో గత 11 ఏళ్లుగా ముందుకు సాగుతున్నామని రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించిన వారు,దేవుడు ఆయనకు కాస్త బుద్దిని ప్రసాదించాలని కోరారు.ప్రస్తుతం వాతావరణ కాలుష్యం పెరిగిపోయిందన్నారు.చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తూ వినాశనానికి ఒడిగడుతున్నారన్నారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడంతోపాటు సంరక్షించుకునే బాధ్యతను సైతం తీసుకోవాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్ రావు,ఊకె రామ్మూర్తి,అడపు జై కుమార్, దాసరి క్రాంతి కుమార్,యర్రయ్య, రిజ్వాన,అంగోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**మండల ప్రత్యేక అధికారి జినుగ మరియన్న**

**సీజన్ లో ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**



**తోవ్వ, నెల్లికుదురు, జూన్ 11**

వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున అన్ని ప్రభుత్వ శాఖలు ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగా మరియన్న ఆయా శాఖల అధికారులను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో డి బాలరాజు అధ్యక్షతన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ప్రగతిపై సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నే మెరుగైన విద్య, ప్రభుత్వ ఆసుపత్రిలోని మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రతి కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న త్రాగునీరు లో ఎలాంటి లీకేజీలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ అధికారులు విరిగిన స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులు చేపట్టి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రధానంగా బడిబాట ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు, సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక తహసిల్దార్ చందా నరేష్, మండల వైద్యాధికారి శారద, విద్యాధికారి ఏ రామదాస్, మిషన్ భగీరథ ఏఈ అరుణ్ అంగన్వాడి అధికారి విజయలక్ష్మి, మండల పంచాయతీ అధికారి భానోత్ పద్మ, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్, సంబంధిత శాఖ లఉద్యోగులు తదితరులున్నారు.

# బలుపు మాటలు మాట్లాడితే ఖబడ్దార్ కేటీఆర్

**జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్**

**తొవ్వ, దంతాలపల్లి, జూన్. 11**

కాళేశ్వరం కమీషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరైన సందర్భంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మాట్లాడిన మాటలు దారుణం అని, బలుపుతో, అహంకారంతో పరుష పదజాలం వాడిన కేటీఆర్ వెంటనే రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ డిమాండ్ చేశారు. జడ్పీటీసీ స్థాయి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు జనాల్లో ఉంటూ, జనం కొరకు నిలిచి పట్టుదలతో ఎదిగిన నాయకుడు రేవంత్ రెడ్డి అని, కానీ కేటీఆర్ మాత్రం చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టి కే.కే మహేందర్ రెడ్డి బలంగా నిర్మించుకున్న సిరిసిల్ల నియోజకవర్గాన్ని అప్పటికప్పుడు అమెరికా నుండి ఊడిపడి ఎమ్మెల్యేగా గెలిచారని, అమరవీరుల ఆత్మ బలిదానాలు,ఉద్యమకారుల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రానికి పది యేండ్లు తండ్రి చాటు బిడ్డగా మంత్రి అయ్యాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన నాటి నుండి క్షణం తీరిక లేకుండా ప్రజాపాలనలో నిమగ్నం అయిన నాయకుడైతే, అధికారం,హెూదాను అడ్డుపెట్టుకొని సిని తారలతో పది యేండ్లు జల్సాల్లో మునిగిపోయిన నాయకుడు కేటీఆర్ అని సతీష్ విమర్శించారు. అలాంటి అహంకారి, బ్రోకరు కేటీఆర్ రేవంత్ రెడ్డిని విమర్శించేంత స్థాయి లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం



భారీగా పెంచి, నాసిరకంగా నిర్మించి కమిషన్లు దండుకున్నారని అందుకే పిల్లర్లు కుంగి బీటలు వచ్చాయని ప్రజాసంఘాలు, సామాజికవేత్తలు, పర్యావరణ నిపుణులు నుండి ఫిర్యాదులు వస్తే నిజానిజాలు వెలుగులోకి తెచ్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పీసీ. ఘోష్ అధ్యక్షతన కాళేశ్వరం కమిషన్ ను కేంద్రం నియమిస్తే, అట్టి కమిషన్ ముందు కేసీఆర్ ను 115వ సాక్షిగా మాత్రమే విచారణకు పిలిచారని, అంతకుముందు 114మంది సాక్షులు విచారణకువస్తే లేని ఉలిక్కిపాటు కేసీఆర్ ను విచారణకు పిలువగానే ఎందుకు దొంగలు దొంగలు భుజాలు తడుముకున్నట్లు భయపడుతున్నారని సతీష్ ప్రశ్నించారు?. మీకు చేతనైతే కాళేశ్వరం కమిషన్ సభ్యుల ప్రశ్నలకు నిజాలు చెప్పి మీ శీలంను నిరూపించుకోవాలని సతీష్ సూచించారు. పదహారు నెలలుగా అధికారంలో లేకుండా పోయేసరికి మతి భ్రమించి ఇష్టం వచ్చినట్లు జన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నోటికి వచ్చినట్లు బలుపు మాటలు మాట్లాడితే మాత్రం ఖబర్ధర్ రకుల్ రావు... కాంగ్రెస్ పార్టీ సైన్యం చూస్తూ ఉరుకోదని, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోద మల్లికార్జున్ గౌడ్

**తొవ్వ, చౌటుప్పల్, జూన్ 11 :**



మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోద మల్లికార్జున్ గౌడ్ నియమించినట్టు మాస్ వ్యవస్థాపకులు శ్రీ కటకం నర్సింగ్ రావు ప్రకటించారు . మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు ఈ కమిటీలో మునుగోడ నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన, పెద్దలకు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త గారికి, ధన్యవాదాలు తెలుపుతూ, గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు మాస్ అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కృతజ్ఞతలు తెలిపారు , సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను (కుల వృత్తులు చేసుకునే) వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచ డమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం, ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి, బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది

## పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



తొవ్వ ,ప్రతినిధి ,జులై 11:

జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని బుధవారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు .ఇటీవల కాలి గాయంతో యశోద ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యే పల్లాని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు .

**ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**

## పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం

**యాసాడి బాలాజీ రెడ్డి**



**తొవ్వ,కేసముద్రం, జూన్ 11:**

మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అధికారులు హౌసింగ్ ఏఈ అభినయ్ గ్రామ కార్యదర్శి షబ్బీర్ మధు నాయుడులు ఐదు కుటుంబాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బుధవారం భూమి పూజ కార్యక్రమంనిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి యాసాడి బాలాజీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంద్రమ్మ గృహ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని గత పది సంవత్సరాల పరిపాలనలో ఏ నాయకుడు ఒక్క పేదవాడికి ఇల్లు కట్టివ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి పక్క ఇందిరమ్మ గృహాలు నిర్మించి తీరుతున్నారని కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రతి పేదవాడు గృహాలు నిర్మించుకొని నిరుపేదల సొంత ఇల్లు సహకారం నెరవేరిందని వారు అన్నారు . ఈ యొక్క కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ నాగేల్లి వెంకన్న మేడి కనకతార భూక్య వినోద మాజీ సర్పంచ్ నాగెల్లి శ్రీనివాస్ . కాంగ్రెస్ పార్టీ నాయకులు భూలోక రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ దామోదర్ సీఏ ఎడ్ల రవి గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: జూన్ 11**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి, బోజన నాణ్యత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జి లు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు నీటిగోస తీర్చిన మహానేతపై విచారణలా

**రాజకీయ కక్ష సాధింపు, వేధింపుల కోసమే కమిషన్ విచారణ**

**కెసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్ కు కాలం చెల్లింది**

**బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్,11:** తెలంగాణ కరువును తీర్చిన జీవధార కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసిఆర్ గారిని విచారణకు పిలవటం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజు కాళేశ్వరం తో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్ గారి పై విచారణ చేపట్టడం అంటే రేవంత్ రెడ్డి కక్ష సాధింపు వైఖరి స్పష్టంగా కనబడుతుంది కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందుతుంద తెలంగాణను పచ్చని మాగాణంగా గా మార్చిన భగీరధుడు కేసీఆర్ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను నిలిపింది కేసీఆర్ మసకబార్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.కానీ అది కుదరదని ఆయన తెలుసుకుంటే మంచిరాజకీయ కక్ష సాధింపులు వేధింపులు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరిపాలన తెలంగాణ ఉద్యమాన్ని, తర్వాత ప్రభుత్వాన్ని గొప్పగా నడిపిన వ్యక్తి కేసీఆర్ స్వరాష్ట్ర సాధన, సాధించిన తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన నేత కేసిఆర్.60 ఏళ్లలో తెలంగాణను అరిగోసలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బతుకు మార్చిన కేసీఆర్ గారి పై విచారణ కు పిలవడం అంటే ఇది నిజంగా హేయమైన చర్య ముమ్మాటికి కాళేశ్వరం తెలంగాణ జీవధారనే యావత్ తెలంగాణ సమాజం, రైతన్నలు నేడు కేసీఆర్ మద్దతుగా నిలుస్తున్నారు.తెలంగాణ దిశా దశను మార్చిన కేసీఆర్ గారిని, వారి స్థాయిని తగ్గించే కుట్ర జరుగుతుంది.మీరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ గారి స్థాయి మరింత పెరుగుతుంది తప్ప తగ్గదుగాక తగ్గదు కమిషన్ ముందు వాస్తవాలను కేసీఆర్ గారు హరీష్ రావు గారు స్పష్టంగా తెలియజేశారు. రేవంత్ సర్కార్కు కాలం చెల్లింది. ఆరు గ్యారంటీ లు అమలు చేయకుండా కక్షసాదింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. ప్రజాక్షేత్రంలో రేవంత్ కు ప్రజలు బుద్ధి చెబుతారు.

## ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం
# పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి..

**- భూభారతి సదస్సు వద్ద రైతుల నిరసన.. - నూతన చట్టంలో న్యాయం చేయాలి..**

**- డిప్యూటీ తాసిల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేత..**



**తొవ్వ,కేసముద్రం, జూన్ 11:** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి చట్టంపై బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామ రైతులు పలుమార్లు ఎంజాయ్మెంట్ సర్వే చేయడం జరిగిందని ఇటీవల మార్చి, ఏప్రిల్, మే నెలలో రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పకడ్బందీగా ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించారని, సర్వే ప్రకారం తాము సాగు చేసుకుంటున్న భూములకు తెలంగాణ రాష్ట్రంలో నూతన చట్టం భూభారతి ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతులు రెవెన్యూ సదస్సు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ ముందు గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా ధరణి లో తమ భూములను అటవీ భూములుగా పేర్కొనడం వల్ల కొత్తగా పటాదారు పాస్ పుస్తకాలు జారీ చేయకుండా నిలిపివేశారని పలుమార్లు ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించారని ఈ సమస్యను గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించడం లేదని నూతన భూభారతి చట్టంలోనైనా మా ఉమ్మడి నారాయణపురం రెవిన్యూ పరిధిలో సాగులో ఉన్న భూమికి పూర్తిస్థాయిలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం సాగులో ఉన్న ప్రతి రైతుకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రాగం ఎర్రయ్యకు గ్రామ రైతులందరూ కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ నారాయణపురం గ్రామ భూ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పాసుపుస్తకాలు జారీ చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యం ఏ.మజీద్, ఏ ఎస్ ఓ ఎన్ వేణు, జూనియర్ అసిస్టెంట్ ఎ .సుధాకర్, రికార్డు అసిస్టెంట్లు ఎస్. నాగలక్ష్మి, టి .సుహాసిని, ఫీల్డ్ టెక్నికల్ స్టాప్ యం. మధు, పంచాయితీ కార్యదర్శులు నిరంజన్ రెడ్డి, విజేత, నివాస్, మాజీ ఎంపీటీసీ ధారావత్ రవి నాయక్, మాజీ సర్పంచులు పూకంటి సారంగ రెడ్డి, పందుల లక్ష్మీపతి, గ్రామ పెద్దలు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ బడి బాట.. చిన్నారుల జీవితానికి పూలబాట

**- అంగన్ వాడీ సూపర్వైజర్ ఆర్.విజయ.. - అంగన్వాడీ టీచర్ రాజమణి ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ..**

**తొవ్వ,కేసముద్రం, జూన్ 11:** అంగన్ వాడీ బడిబాట.. చిన్నారుల జీవితానికి పూలబాట అని అంగన్వాడీ సూపర్వైజర్ ఆర్.విజయ అన్నారు. బుధవారం కేసముద్రం స్టేషన్ అంగన్వాడీ కేంద్రం టీచర్ రాజమణి ఆధ్వర్యంలో చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలలో అమ్మను మరిపించే చక్కటి ఆటపాటలు, కథలు, తెలుగు ఇంగ్లీష్ బోధన, మానసిక అభివృద్ధి, మేధాశక్తిని పెంపొందించే స్వేచ్ఛ, ఆటపాటలు,నిపుణులచే సూచించబడిన ప్రీ స్కూల్ యాక్టివిటీస్ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు లలిత, పుష్పలీల, స్వర్ణలతతో పాటు ఎం.చంద్రకళ,జి. పద్మ, నగ్మా, జహీరా, వి.సాత్విక, ఆయాలు అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## బలహీన వర్గాల బంధువు : సమ్మయ్య గౌడ్

**చిన్నారులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం - పట్టు వస్త్రాల బహుకరణ**

**తొవ్వ,కేసముద్రం,జూన్ 11:** కేసముద్రం మున్సిపాలిటీ చైతన్య నగర్ కాలనీకి చెందిన వల్లందాస్ సంధ్య- శ్రీనివాస్ దంపతుల కుమార్తె లు స్వాన్ శ్రీ, హిమాన్ శ్రీ ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్నారులను ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకన్న,కొమ్ము రాహుల్,వల్లందాస్ అనిల్,వల్లందాస్ మహేష్,మిట్ట గడుపుల మహేందర్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



**ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన**

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 11 :** నర్సంపేట పట్టణంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వరంగల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద , ఆర్డీవో ఉమారాణి , ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి , నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, రామ్ చరణ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం, అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుతో
## పేదింటి కళ సహకారం అయింది

**మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి. హరిబాబు**



**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్,11:** బుధరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ప్రొసీడింగ్స్ కాపీ లు అందజేసిన ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమురి హరిబాబు గారు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు బుధరావు పేట గ్రామంలోఇళ్ళ నిర్మాణానికి ప్రొసీడింగ్స్ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసుధన్ రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ బుధరావు పేట ఎక్స్ ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి గారు,బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షుడు . షేక్ లాల్ సాహెబ్, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్, మరియు సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుని
## కుటుంబానికి ఆర్థిక సాయం



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూ న్ 11**
రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశాలి కుటుంబానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు కొంగరి సుధాకర్ చిన్న కొడుకు కొంగరి యోగేష్ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధ శ్రీనివాస్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చులకోసం సంస్థ అధ్యక్షులు ఇడెం రాధ శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గంజి శ్రీను , పున్న వెంకటేశం , కొంగరి జానయ్య , గంజి నర్సింహ్మా , రావీటి సతీష్ , వనం సత్తయ్య పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన స్వయంభు మానస దేవి ఆలయం

### కోరికలు నెరవేరాలంటూ ముడుపులు కట్టిన భక్తులు





**గన్నేరువరం, జూన్ 11**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం ఖసింపేట గ్రామంలో పవిత్రమైన ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వయంభు మనసా దేవి అమ్మవారి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణభారత దేశంలో మొదటిది భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ స్వయంభూ మానస దేవి మహా క్షేత్రం. మరొకటి హరిద్వార్-రెండవది మానస దేవి ఆలయం ఉంది. ఖసింపేట గ్రామంలో కొలువై ఉంది. రైతు వ్యవసాయ పొలంలో స్వయంభుగా వెలసిన అమ్మవారు. అరుదైన ఆలయాలో మనసా దేవి ఆలయం ఒకటి.వీరభద్ర స్వామి ఆలయం పునర్నిర్మాణలో భాగంగా లక్ష్మీదేవి అమ్మవారు, మానస దేవి అమ్మవారు కనబడడం జరిగింది. చుట్టూ ప్రకృతి సోయగాల మధ్య పల్లె పకృతి అందాలలో చుట్టూ పచ్చని చెట్ల మధ్యన ప్రశాంతమైన వాతావరణంలో.ఇక్కడ అమ్మవారితో పాటు అపురూప లక్ష్మి,సీతారామ లక్ష్మణ,ఏకశిలా ఆంజనేయ, వీరభద్ర స్వామి,గణపతి దేవాలయం,108 నాగ విగ్రహాలతో కొలువై ఉన్న శివలింగాలు కోనేరులో ఉన్నాయి. వారు మనసులో కోరిన కోరికలు ఫలించాలని నిత్యం 108 నాగ విగ్రహాలకు గుండంలోని నీటితో అభిషేకం భక్తులు చేస్తూ ఉంటారు. భక్తులు కోరి నా కోరికలు నెరవేరాలని ముడుపులు ఏకశిలా ధ్వజస్తంభానికి కడతారు. నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది ఈ దేవాలయం.ఇక్కడ నిత్యం అన్నదాన కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిత్యం అన్న ప్రసాదాలను స్వీకరిస్తూ ఉంటారు. మానసా దేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్ర రెడ్డి, ప్రధాన అర్చకులు పెండ్యాల అమర్నాథ్ శర్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణభగవాన్ పూజా సత్సంగం కార్యక్రమం

**త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానంలో క్షర అక్షర పురుషోత్తమ వివరం తెలుసుకొని ఆచరించాలి**

**ప్రతి ఇందువు ఇంట్లో భగవద్గీత గ్రంథం ఉండాలి**

**ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**

**ఎల్కతుర్తి, జూన్ 11**

త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యులు హిందూ శివ నారాయణ సింగ్, హిందూ రేవతి వరంగల్ పోచం మైదాన్ పరిధిలోని దేశాయిపేట స్వగృహంలో శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి 101 దైవ గ్రంథాలు జ్ఞానము ప్రతి మానవుడు తెలుసుకొని దైవ జ్ఞానాన్ని ఆచరించి ప్రతి మనిషికి చివరి గమ్యమైనటువంటి మోక్షాన్ని పొందాలని తెలియజేస్తూ దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుందనీ ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో శ్రీకృష్ణ భగవాన్ వారి పూజ సత్సంగం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల,గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం.



బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్,రాకేష్ , సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, తనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, భక్తులు దైవజ్ఞాన శ్రీ కృష్ణ భగవాన్ పూజ సత్సంగ కార్యక్రమములో పాల్గొన్నారు

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే



పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%-%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి.

## గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 11:**

గొల్లగూడెం తండాకు చెందిన బానోతు అరుణ ,మంగీలాల్ నూతన గృహప్రవేశం మరియు వారి కూతురు కీర్తన కు కర్ణ వేదన కుమారుడు అభినవ్ నాయక్ పంచకట్టు కార్యక్రమం పాల్గొని వారి కుటుంబాన్ని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ నాజీ తండా మాజీ సర్పంచ్ బాలకిషన్ బి ఆర్ఎస్ మండల నాయకులు వల్లేపు శ్రీను గొంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తాండవ కృష్ణ నృత్యాలయ నాట్య శ్రీ ఉదయశ్రీకి అరుదైన గౌరవం

**మలేషియా తెలుగు సంఘం యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 11:**

మహబూబాబాద్ జిల్లాకు చెందిన తాండవ కృష్ణ నృత్యాలయ నాట్య శ్రీ ఉదయశ్రీకి అరుదైన గౌరవం దక్కింది మలేషియా తెలుగు సంఘం , యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ నృత్యోత్సవ కార్యక్రమం మలేషియాలోని కౌలాలంపూర్ సిటీలో టానబుసం ఆడిటోరియంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భారతదేశం,చైనా ,మలేషియా థాయిలాండ్, ఇతర దేశాల నుండి కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యునైటెడ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ హెరిటేజ్ ఆర్గనైజేషన్ మలేషియా వారు మహబూబాబాద్ జిల్లాకు చెందిన నాట్య శ్రీ ఉదయశ్రీ కి **life time achievement award** గౌరవ పూర్వకంగా అందించారు ..మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి ఇంటర్నేషనల్ స్థాయి వరకు ఎదిగినందుకు అత్యుత్తమమైన పురస్కారాన్ని స్వీకరించినందుకు పలువురు ప్రశంసించారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య

**తొవ్వ ,మహబూబాబాద్ ,జూన్ 11:**




బడిబాట ఆరవ రోజు కార్యక్రమంలోభాగంగా బుధవారం మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మార్వో కాటం చంద్ర రాజేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,"విద్యార్థుల తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం ఇంకా ఇలాంటి ఎన్నో పథకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు" . అనంతరం ఎమ్మార్వో గ్రామంలో పర్యటించి తల్లిదండ్రులతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంకా బద్రి నారాయణ గారు మాట్లాడుతూ, " ఎస్ఎస్సి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని మాధవాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని చాలా మంది విద్యార్థులకు500 లకు పైగా మార్కులు వచ్చాయని , కావున తల్లిదండ్రులు బాగా ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుని కలిసిన పీసీసీ వైస్ ప్రసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొవ్వ ,పాలకుర్తి ,జూన్ 11:**

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పదవి లభించడాన్ని పురస్కరించుకుని. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి . వారిని నివాసాలలో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు..పార్టీ పట్ల నా నిబద్ధతకు ఇది గుర్తింపు. ఈ బాధ్యతను నిస్వార్థంగా నెరవేర్చుతాను అని ఝాన్సీ రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఇతర నాయకులూ పాల్గొన్నారు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# హనీమూన్ హర్రర్ కేసులో సోనమ్ తో సహా నలుగురు అరెస్ట్



**తొవ్వ ,డెస్క్ 09:**
మేఘాలయ హనీమూన్ హర్రర్ కేసులో సోనమ్? సహా నలుగురు నిందితులకు షిల్లాంగ్? కోర్ట్ 8 రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది. సోనమ్?ను మంగళవారం అర్ధరాత్రే పోలీసులు రిమాండ్?లోకి తీసుకోగా, మిగిలిన నిందితులు బుధవారం ట్రాన్సిట్? రిమాండ్?పై వచ్చారని ఓ సీనియర్ అధికారి తెలిపారు. "నిందితులందరికీ 10 రోజుల రిమాండ్? విధించాలని పోలీసులు కోరారు. కానీ కోర్ట్? 8 రోజుల కస్టడీకి అనుమతించింది" అని తూర్పు ఖాసీ హిల్స్? జిల్లా ఎస్పీ వివేక్? సయూమ్ చెప్పారు.

**క్రైమ్ సీన్ రీకన్?స్ట్రక్షన్?**
"నిందితులను సోహ్రైలోని నేరం జరిగిన చోటుకు తీసుకెళ్లి, వారితో క్రైమ్ సీన్ రీకన్?స్ట్రక్షన్ చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రయత్నిస్తోంది. అందుకే వారిని పోలీస్? కస్టడీకి ఇవ్వమని కోర్ట్?ను కోరాం. దీనితో ఇండోర్?లో అరెస్ట్ చేసిన నిందితులకు 6 రోజుల రిమాండ్?, ఘాజీపూర్?లో అరెస్ట్ చేసిన నిందితురాలికి మూడు రోజుల రిమాండ్?కు సిట్ అదేశించింది" అని ఓ అధికారి తెలిపారు.

# కాళేశ్వరం కమిషన్ ధర్మంగా పనిచేస్తే కేసీఆర్ పైన పెట్టింది లొట్టపీసు కేసు...

## బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్



**తొవ్వ ,డెస్క్ , జూన్ 11:**
కాళేశ్వరం కమిషన్ ధర్మంగా పనిచేస్తే ఇది లొట్టపీసు కేసు అని పక్కన పెడుతుందని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్? అన్నారు. ఎన్డీఎస్?ఏ నివేదిక బీజేపీ ఆఫీసులో తయారైందన్న కేటీఆర్? ప్రస్తుతం నివేదికలు ఎలా కావాలంటే అలా అని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నారని విమర్శించారు.ఆరు గ్యారంటీలు ఏమైనవి : 2014లో ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఒక దుర్భిక్ష, కరవు ప్రాంతంగా ఉండేదని కేటీఆర్? గుర్తుచేశారు. వరి ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న రాష్ట్రం, కేసీఆర్? ప్రభుత్వం వచ్చాక 2023 నాటికి పంజాబ్?, హరియాణాలను తలదన్ని అగ్రభాగానికి చేరుకుందన్నారు. తెలంగాణ తెచ్చింది కేసీఆర్?, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అనేది చరిత్ర దాచలేని సత్యమని కేటీఆర్? వ్యాఖ్యానించారు. ఎన్ని కేసులు వేసి కుట్రలు చేసే ప్రయత్నం చేసినా భయపడమన్నారు. రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్? ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. కాంగ్రెస్? ఇచ్చిన నాలుగు వందల ఇరవై హామీలు, ఆరు గ్యారంటీలు ఏమైనవి అని అడుగుతూనే ఉంటానన్నారు.

# నీటిపారుదల శాఖ లో మరో అవినీతి తిమింగలం ....

## ఈఈ నూనె శ్రీధర్ ఇంట్లో భారీ ఆస్తులు



**తొవ్వ ,ప్రతినిధి జూన్ 11:**
నీటిపారుదల శాఖ(ఇరిగేషన్? డిపార్ట్?మెంట్) ఈఈ నూనె శ్రీధర్ నివాసం, ఆఫీసు, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులను గుర్తించారు. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు, అమీర్‌పేటలో కమర్షియల్? బిల్డింగ్, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లుగా గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టుగా తేలింది. బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ రూ.వందల కోట్లు ఉంటుందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తన కుమారుడి పెళ్లిని డెస్టినేషన్ వెడ్డింగ్?లో భాగంగా థాయ్?లాండ్?లో కోట్లు ఖర్చుపెట్టి జరిపించారు.భారీగా ఆస్తులు గుర్తింపు : రెండు కార్లు, బంగారు ఆభరణాలతో పాటు బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు అవినీతి నిరోధక శాఖ నిర్ధరించింది. దీంతో శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి న్యాయస్థానంలో హాజరు పర్చారు. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపారు. కాగా శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా(ఎగ్జిక్యూటివ్? ఇంజినీర్?) పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీలకు సంబంధించిన పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘానికి అధ్యక్షుడిగా శ్రీధర్? వ్యవహరిస్తున్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే.

**-తల తాకట్టు పెట్టిన అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు.**

**- జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు.**

**రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. మంత్రి సీతక్క**





తొవ్వ ములుగు ,జూన్ 11:
ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే.తల తాకట్టు పెట్టిన అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు. చేస్తున్నామని జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు చేస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. హామీ ఇచ్చారు , బుధవారం ములుగు జిల్లాలో రాష్ట్ర స్రీ శిశు సంక్షేమ గిరిజన అభివృద్ధి శాఖ పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, సీతక్క అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు



మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.అని అర్హులందరికీ దశలవారీగా ఇల్లు మంజూరు.చేస్తామని త్వరితగతిన న ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారాలను ఆదేశించారు అంగన్వాడీల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు అనంతరం జిల్లాలోని భూ భారతి అమలు తీరూపుꣲ సమీక్ష నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొన్నారు .



**కొసమెరుపు**
ములుగు జిల్లాలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లు రావడంలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు డబ్బులు ఇచ్చిన వారికే ఇండ్లు ఇస్తున్నారని ఆదివాసీ మహిళా తమ ని ఆదివాసీలను పట్టించుకోవడం లేదని ములుగు జిల్లా ఏజెన్సీ పల్లెలలో ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు ,

తొవ్వ
epaper.thovvanews.in
web:thovvanews.in
జనరల్ న్యూస్
12-6-2025

# కెసిఆర్ తో కవిత భేటీ.....

## ఎర్రవల్లి ఫాంహౌస్కు వెళ్లిన ఎమ్మెల్సీ..

## దాదాపు 2 గంటల పాటు సమావేశం!



**తొవ్వ డెస్క్ జూన్ 11 :**
ఎమ్మెల్సీ కవిత బుధవారం ఉదయం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్తో భేటీ అయ్యారు. ఇటీవల కవిత రాసిన లేఖ లీక్ కావడం.. ఆమె అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన తండ్రిని తొలిసారిగా కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు బయల్దేరు ముందు కేసీఆర్ ను కవిత కలిశారు. ఇద్దరు దాదాపు రెండు గంటల పాటు సమావేశం జరిగినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఫాంహౌస్కు వచ్చారన్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకు న్నారు. 'జైకవిత – జై కేసీఆర్' నినాదాలతో చేశారు.





తొవ్వ

జనరల్ న్యూస్

WWW.THOVVA E PAPER


తొవ్వ ముచ్చట్లు

ఎడిటోరియల్ పేజీ

# ఆరోగ్యం విలాసం కాదు - జీవించే హక్కులో భాగం

## గుండె మార్పిడి ఖర్చుపై రీయింబర్స్‌మెంట్ నిరాకరణకు బాంబే హైకోర్టు గట్టి చురక.

ఆరోగ్యం విలాసం కాదు ు అది మౌలిక హక్కు, ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాలరాయలేరని బాంబే హైకోర్టు తాజా తీర్పులో పేర్కొని దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది ఉద్యోగులకు, పెన్షనర్లకు పెద్ద ఉపశమనం కల్గించిందని సీసీజీజీఓఓ జాతీయ ఛైర్మన్ వి. కృష్ణ మోహన్ హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వం లీగల్ లిటిగేషన్ కొనసాగించి మరింత జాప్యం చేయకుండా అందరికీ వర్తింప చేయాలని కోరారు.

సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో పనిచేసిన అనిరుధ్ ప్రతాప్‌రాయ్ నాన్సీ పదవీ విరమణ అనంతరం తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ముంబయిలోని ఏ సీజీహెచ్‌ఎస్ ఎంపానల్డ్ ఆసుపత్రిలోనూ గుండె మార్పిడి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో, ఆయన అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రిలో రూ. 30 లక్షల ఖర్చుతో శస్త్రచికిత్స చేయించుకున్నారు.

అయితే, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్) కేవలం రూ. 1.6 లక్షలే రీయింబర్స్ చేసింది. మిగిలిన మొత్తాన్ని తిరస్కరించడంతో, అనిరుధ్ నాన్సీ హైకోర్టును ఆశ్రయించారు.

తీర్పులో కోర్టు చేసిన ముఖ్య పరిశీలనలు:

1. ప్రాణాలను కాపాడే చికిత్సను "ప్రణాళిక ప్రకారం" అనలేరు.
గుండె మార్పిడి అనేది అత్యవసర శస్త్రచికిత్స. దీన్ని ప్రణాళికబద్ధంగా చేయదలచుకున్నదిగా భావించడం అసహజం అని కోర్టు పేర్కొంది.
2. ఆరోగ్యం హక్కు %-% జీవన హక్కులో భాగం.
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, జీవించే హక్కులో ఆరోగ్య సేవలు కూడా భాగమే. ఈ సందర్భంలో రీయింబర్స్‌మెంట్ నిరాకరణ జీవన హక్కును ఉల్లంఘించటమే అని కోర్టు తేల్చింది.
3. వైద్య సేవల లోపాన్ని ప్రజలు భరించరాదు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందుబాటులో లేకపోతే, నిబంధనల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారిని శిక్షించటం అన్యాయం అని కోర్టు స్పష్టం చేసింది.
4. నియమాల కంటే మానవతా విలువలకు ప్రాధాన్యత.
హై పవర్ కమిటీ యాంత్రికంగా వ్యవహరించిందని కోర్టు వ్యాఖ్యానించింది. నియమాల కంటే మానవీయ కోణం ముఖ్యమని హితవు పలికింది.



తుది తీర్పు:
పిటిషనర్‌కు రూ. 22,08,440/- రీయింబర్స్ చేయాలి.
సంవత్సరానికి 9% వడ్డీ చెల్లించాలి.
4 వారాలలోపు మొత్తం చెల్లించాలని ఆదేశం.
సీజీహెచ్‌ఎస్ వ్యవస్థపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

తీర్పు ప్రాధాన్యం

ఈ తీర్పు ద్వారా ప్రభుత్వ విధానాలలో మానవతా స్పర్శ అవసరమని మరోసారి న్యాయవ్యవస్థ గుర్తు చేసింది. శాసన నియమాలకు లోబడి ఉన్నా, మౌలిక హక్కులకు అనుగుణంగా వాటిని సర్దుబాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వం ముందు ఉంది.

పెన్షనర్లు, వృద్ధులు తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, గౌరవంతో బతికే హక్కు కోసం న్యాయాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం, ప్రభుత్వ విధానాలపై కొత్త ఆలోచనలకు నాంది పలుకుతోంది.


వి. కృష్ణ మోహన్

జాతీయ ఛైర్మన్, కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్వి. కృష్ణ మోహన్


జాతీయ ఛైర్మన్, కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీసీజీజీఓఓ),
కార్యదర్శి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) 9182189533 ,కార్యదర్శి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 9182189533 kmdrdo@gmail.com


# సర్కారు బడి- సకల సౌకర్యాల ఓడి

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**తొవ్వ హైదరాబాద్, జూన్ 11**

కణిక సాహిత్యం సామాజిక సేవ విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితలు పోటీలో నిర్వాహకులు, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈవారం మగువా..ఓ మగువా!! కార్యక్రమంలో "సర్కారు బడి- సకల సౌకర్యాల బడి"అనే అంశంపై నిర్వహించిన కవితల పోటీలో ప్రథమ స్థానంలో కొలచన విజయ భారతి, ద్వితీయ స్థానంలో లక్ష్మి పద్మజ, దుగ్గరాజు, తృతీయ స్థానంలో జె.వి.విజయ్ కుమార్, వరలక్ష్మి, ఈ వారం విజేతలుగా నిలిచారని రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. రమాదేవి మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం తెలుగు బాషను మన తెలుగు బాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు,దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి కావున ప్రభుత్వ పాఠశాలలో పిల్లల చేర్పించాలని కోరారు.మా సంస్థ విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసుల ద్వారా సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆక్యుప్రెషర్ ఆయుర్వేద వైద్య అవగాహనా సదస్సు




**తొవ్వ ,మహబూబాబాద్ ,జూన్ 09:**

కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జూన్ 11 2025 న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఆక్యుప్రెషర్ ఆయుర్వేద వైద్య విధానాలపై ఉచిత అవగాహన తరగతులు అలవాల శ్రీధర్ గైడెన్స్ లో నిర్వహించబడినది .ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ డోలి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆధునిక సమాజంలో అలోపతి ,హెూమియోపతి, మరియు ఆయుర్వేద- ఆక్యుప్రెషర్ మొదలగు వైద్య విధానాలు అందుబాటులో కలవు. ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకొనటకు సహజమైన మందులతో కూడిన ఆయుర్వేద వైద్య విధానాలను అవలంబించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అలవాల శ్రీధర్ గారు మాట్లాడుతూ.... మన శరీరంలోని అంతర్గత అవయవాలలో వచ్చేటువంటి అనారోగ్య సమస్యలను వివరిస్తూ వాటికి ఆయుర్వేదంలో ఎలాంటి మందులను వినియోగించవచ్చునో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు మైస నాగయ్య , కోశాధికారి సోమ విష్ణువర్ధన్ , పెద్ది వెంకన్న, దేవేందర్ రెడ్డి, గూడూరు నాగేశ్వరరావు, మధుసూదన్ రావు ,శ్రీనివాస్ రెడ్డి, బద్రునాయక్ ,రాము, శ్రీనివాస్, బిక్షం ,కిషన్, వెంకటేశ్వర్లు, డోలి జగదీష్, సంధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


ఇది సంగతి..... శుక్రవారం సంచికలో

గిరిజన జిల్లాలో గంజా దందా......

మాదకద్రవ్యాలకు యువత మార్గం